بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 15.09.2023 (Telugu)**

# గౌ॥ కీ॥ శే॥ మిర్జా వసీమ్ అహ్మద్ ఖాదియాన్ గారి సతీమణి గౌ॥ సయ్యదహ్ అమతుల్ ఖుద్దూస్ గారి సద్గుణముల ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 15.09.2023 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ۔ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ۞ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۞ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۞ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۞ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۞ إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۞ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۞ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۞

---

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రవచించిరి. అల్లాహ్ తఆలా చట్టం ప్రకారం ఈ ప్రపంచంలో అడుగు పెట్టిన ప్రతి మనిషి కొంత కాలము గడిపిన తర్వాత ఈ ప్రపంచను విడిచి పోవలసిందే. కాని పుణ్య జ్ఞాపకాలను మిగిల్చిన, ప్రజలకు ప్రయోజనులైన, ధర్మంనకు ప్రాపంచికంపై ప్రాధాన్యతనిచ్చు ఆదర్శమూర్తులు, అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త ఆదేశములను పాటించుటకు ప్రయత్నించువారు, హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం బైఅత్ హక్కును చెల్లించుటకు కృషి చేసిన వారు, అహ్మదియ్య ఖిలాఫత్ పట్ల నిజమైన విశ్వసనీయత కలిగి ఉన్నవారు, ప్రజల హక్కులను చెల్లించుటకు సాధ్యమైనంత వరకు ప్రయత్నించేవారు, అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు అనుక్షణం ప్రయత్నించేవారు, వీరి గురించి ప్రతి ఒక్కరి నోట పొగడ్తలు మాత్రమే వినబడతాయి, ఈ విధంగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశము మేరకు వారికి స్వర్గము అనివార్యమైపోతుంది.

ఇప్పుడు నేను ఈ సద్గుణములు గల ఒక ఉనికి అనగా కీ॥ శే॥ హజ్రత్ డాక్టర్ మీర్ ముహమ్మద్ ఇస్మాయీల్ గారి కుమార్తె, కీ॥శే॥ గౌ॥ మిర్జా వసీమ్ అహ్మద్ గారి సతీమణి అయిన గౌ॥ అమతుల్ ఖుద్దూస్ గారి గురించి ప్రస్తావించబోతున్నాను. వీరు హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ రజియల్లాహు తఆలా అన్హు గారి కోడలు. వీరు ఖాదియాన్‌లోనే నివాసముండేవారు. కాని గత కొద్ది రోజుల నుండి తమ రబ్వాలోని తమ కుమార్తెల వద్ద వచ్చి ఉండిరి. వీరు 96 సం॥ల వయసులో మృతి చెందారు. انا لله وانا اليه راجعون. అల్లాహ్ తఆలా కృపానుసారము 1/9 భాగము వసియ్యత్ చేసి ఉండిరి.

1951 వార్షిక సభ (జల్స సాలానా) సందర్భమున హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ రజియల్లాహు తఆలా అన్హు వీరి నికాహ్ సాహిబ్జాద మిర్జా వసీమ్ అహ్మద్ గారితో చదివించిరి. వధువును పంపుతున్నప్పుడు హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ రజియల్లాహు తఆలా అన్హు తమ కుమారుని తరపున కాక వధువు వారి తరపున పాల్గొన్నారు. మృతురాలికి అల్లాహ్ తఆలా ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుణ్ణి ప్రసాదించెను. ఒక కుమార్తె అమతుల్ అలీమ్ గారిప్పుడు సదర్ లజ్న పాకిస్తాన్‌గా ఉన్నారు, వీరు వకీలె ఆలా తహ్రీకె జదీద్ గౌ॥ మన్సూర్ అహ్మద్ ఖాన్ గారి సతీమణి. రెండవ కుమార్తె అమతుల్ కరీం

గారు కెప్టెన్ మాజిద్ గారి సతీమణి. మూడవ కుమార్తె అమతుల్ రవూఫ్ గారు డాక్టర్ ఇబ్రాహీమ్ మునీబ్ గారి సతీమణి. వీరి కుమారులైన మిర్జా కలీమ్ అహ్మద్ గారు అమెరికాలో నివాసముంటున్నారు.

గౌ॥ మిర్జా వసీమ్ అహ్మద్ గారు తమ వివాహము సందర్భమున పాకిస్తాన్ వచ్చి ఉండిరి. వారి వివాహమై ఇంకా కొన్ని రోజులే గడిచెను. తమ భార్యను తమ వెంట తీసుకొని వెళ్లుటకు కాగితములను సిద్ధము చేసుకుంటుండిరి. పాకిస్తాన్ మరియు భారత్ సంబంధములు ఒక్కో సారి ఉద్రిక్తంగా మారుతాయి. ఆ రోజులలో కూడ ఈ విధంగానే సంప్రదింపులు మంచిగా లేకుండెను. హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ రజియల్లాహు అన్హు వారికిట్లు సూచించిరి. భార్య కాగితములు సిద్ధమగుతుంటాయి. నువ్వు ఆ విషయమును విడిచి పెట్టు, తక్షణమే విమానములో సీట్ బుక్ చేసుకో, విమానము లభించనిచో చార్టర్ విమానము బుక్ చేయవలసి వచ్చినను చేసుకొనుము, ఎందుకనగా నువ్వు వెళ్లుట చాలా ముఖ్యము. నువ్వు ఆదర్శముగా నిలవనిచో, త్యాగము ఇవ్వనిచో ప్రజలు ఎలా త్యాగమివ్వగలరు.

ఈ త్యాగము మిర్జా వసీమ్ అహ్మద్ గారికి చెందినను ఇది అమతుల్ ఖుద్దూస్ గారి త్యాగము కూడ అనబడును. కాగితములు ఎప్పుడు పూర్తి అవుతాయో తెలియదు, పరిస్థితులు మంచిగా లేకుండెను, వర్తమాన ఖలీఫా ఆదేశమైనందున ఎంతో ఆనందముతో తమ భర్తకు వీడ్కోలు పలికి, ధర్మంనకు ప్రాపంచికంపై ప్రాధాన్యతనిచ్చిరి. గౌ॥ అమతుల్ ఖుద్దూస్ గారి కాగితములు పూర్తగుటకు సుమారు ఒక సంవత్సరం పట్టినది. వారు ఖాదియాన్‌కు వెళ్తున్నప్పుడు హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ రజియల్లాహు అన్హు ఆమెకిట్లు సూచించారు. ఉమ్మె నాసిర్ గృహములో నివాసముండుము. అక్కడ హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం అడుగులు ఎక్కువ పడ్డాయి. వారి వరండాలో హుజూర్ దర్స్ కూడ ఇచ్చారు.

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ రజియల్లాహు అన్హు వారికి ఇంకా ఇట్లు ఉపదేశించారు. లజ్నా జమాఅత్‌లను సమకూర్చండి. కావున గౌ॥ అమతుల్ ఖుద్దూస్ గారు ఖాదియాన్‌కు చేరుకున్న తర్వాత మహిళలను సమావేశపరచడం, వారితో సానుభూతిగా వ్యవహరించడంలో చాలా కీలకమైన పాత్ర పోషించారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌రాబె రహిమహుల్లాహు లండన్‌కు చేరుకున్న తర్వాత మొదటి ఖుత్బా జుమాలో ఐరోపాలో ఇస్లాం ప్రచారము కొరకు రెండు కేంద్రములను ఏర్పాటు చేయుటకు ధన త్యాగము గురించి పిలుపునిచ్చిరి. సదర్ లజ్నా భారత్‌గా ఉన్న గౌ॥ అమతుల్ ఖుద్దూస్ గారి నాయకత్వంలో భారత్ లజ్నా తమ స్థోమతిని మించి త్యాగము చేయు అనుగ్రహము పొందిరి. ఆమె స్వయంగాను తమ ఆభరణములన్నిటిని ఈ పిలుపునకు సమర్పించిరి.

1991 సం॥లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌రాబె రహిమహుల్లాహు ఖాదియాన్‌కు వెళ్లినప్పుడు వారు (రహ్మ) ఖాదియాన్ లజ్నా ధన త్యాగములను ఎంతో ఆసక్తికరంగా ప్రస్తావించారు. వారిట్లనిరి. అల్లాహ్ తఆలా కృపానుసారము భారత లజ్నా గురించి వారు సాటిలేని ఉదాహరణ నెలకొల్పారని నేను చెప్పగలనని అన్నారు. వారిని హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఖాదియాన్‌కు పంపించినప్పుడు లజ్నాను ఏకము చేయాలని వారికి సూచించిరి. కావున ఆమె అక్కడికి చేరుకోగానే మొదట జనరల్ కార్యదర్శి ఖాదియాన్‌గా బాధ్యతలు స్వీకరించిరి. అనంతరం 1955 సం॥లో స్థానిక సదర్ లజ్నా, అనంతరం భారత్ జాతీయ సదర్ లజ్నాగా ఎన్నికైరి. 46 సం॥ల వరకు వారిలా సేవలందించారు.

అమతుల్ ఖుద్దూస్ గారు పవిత్ర ఖుర్ఆన్ పట్ల చాలా సేవలందించారు. ఖాదియాన్‌లోని 250 అమ్మాయిలకు పవిత్ర ఖుర్ఆన్ చదివించారు. భారత్‌లోని ఎఫ్.ఏ. మొదలగు వరకు చదివిన అమ్మాయిలు 3, 3 నెలల కొరకు ఖాదియాన్ వచ్చేవారు. అప్పుడు ఆమె వారికి పవిత్ర ఖుర్ఆన్ అనువాదము చదివించేవారు. చాలా కష్టపడి ఆమె లజ్నను చక్కదిద్దిరి. అతిథి మర్యాదల గుణము వారిలో అసాధారణ రీతిలో ఉండెను. ఆమె కుమార్తె ఇట్లనిరి. మా తండ్రి గారికి చాలా సహకరించారు. చాలా పేదరిక పరిస్థితులుండెను. మధ్యాహ్నము కేవలం పెసరి పప్పు వండేది. పాలు, పెరుగు కొరకు తండ్రి గారు ఒక బర్రెను పెట్టుకొనిరి. ఎవరైనా అతిథి వచ్చినప్పుడు నిస్సంకోచంగా తమకు అందుబాటులో ఉన్నదే వడ్డించేవారు. వారొక మంచి భార్యగా ఉండిరి, కష్ట పరిస్థితులలో సహకరించేవారు. ఎన్నడు ఏమియును అడగ లేదు. లభించే ఆదాయముతోనే ఆనందంతో పూట గడుపుకునేవారు. పరిశుభ్రతను ఇష్టపడేవారు, ప్రతి పని పద్ధతిగా చేసేవారు. చివరి వయసులో చూపు కోల్పోయిరి. పరికరం సహాయంతో చాలా కష్టంగా వినగలిగే వారు. అయినను ఎంతో సంతోషంతో జీవితము గడిపిరి. ఆరోగ్యము గురించి ఎప్పుడు అడిగినా అల్‌హందులిల్లాహ్ అనేవారు. వర్తమాన ఖలీఫా ద్వారా చందా పిలుపు ఏది వెలువడినను మొట్ట మొదటి చందా ఖాదియాన్‌లో మిర్జా వసీమ్ అహ్మద్ గారి తరపున, వారి సతీమణి తరపున వచ్చేది. మేము పవిత్ర ఖుర్ఆన్ చదువుతుండగా ఏదేని తప్పు చదివినచో మా తల్లి గారు వేరే గదిలో ఉన్నను అక్కడి నుండే సరిదిద్దేవారు. వారికి పవిత్ర ఖుర్ఆన్ జ్ఞాపకమున్నట్లు అనిపించేది.

ప్రజల దుఃఖ, సుఖాల సందర్భములలో అనారోగ్యంతో బాధపడుతున్నను సదా పాల్గొనేవారు. ఖాదియాన్‌లోని అమ్మాయిలకు కుట్టు మషీన్ నేర్పించేవారు. అందరితో కలిసి మెలిసి ఉండే విధంగా ఖాదియాన్‌లో చాలా మంచి సంస్కృతిని ఆమె ఏర్పాటు చేసిరి.

దేశ విభజన తర్వాత రతన్ బాఘ్ లాహోర్, తర్వాత రబ్వాలోని మట్టి గృహములలో హజ్రత్ అమ్మాజాన్ రజియల్లాహు అన్‌హాకు పవిత్ర ఖుర్ఆన్, మల్ఫూజాత్ వినిపించే అనుగ్రహము వీరికి లభించినది. ఆమె తమ హిస్స జాయిదాద్, వసియ్యత్ చందా తమ జీవితములోనే చెల్లించిరి. వీరు తహ్‌రీకె జదీద్ దఫ్తర్ అవ్వల్‌లో పాల్గొన్నారు. ఆరంభ సమయములోనే నమాజ్ చదవాలని తమ పిల్లలకు ఆమె సూచించేవారు. చాలా అమ్మాయిలను వారు పెంచి పోషించారు. వారిని చాలా చక్కగా తీర్చి దిద్దారు. తర్వాత వారికి వివాహములు చేయించారి. దర్వేషీ కాలములో ఆర్థిక స్థితులు చాలా బలహీనంగా ఉండెను. ఎవేరని దర్వేష్ కెమార్తె వివాహమైనప్పుడు తమ ఆభరణము ధరించుటకు ఇచ్చేవారు. నీకు ఇష్టమున్నని రోజులు ధరించుమని అనేవారు. తర్వాత మరో అమ్మాయి వివాహమైనప్పుడు ఆ ఆభరణము ఆమెకు ఇచ్చేవారు. ప్రజలు తమ వస్తువులను తెచ్చి వారి వద్ద న్యాసముగా పెట్టుకునేవారు. వారెంతో నిజాయతితో ఆయా వస్తువులన్నిటిని భద్రపరిచేవారు. చాలా మంది అమ్మాయిలకు క్రమ శిక్షణ నేర్పించిరి, వారి కట్న కానుకలను సిద్ధము చేసిరి, దర్వేష్‌ల వితంతువులకు పండుగ కానుకలిచ్చేందుకు తాము స్వయంగా వారింటికి వెళ్లేవారు. వారి కుమారుడు ఇట్లు తెలిపిరి. అధికంగా అతిథులు దారుల్ మసీహ్‌లో నివాసముండేవారు. మా తల్లి గారు 11, 12 సం11ల పిల్లలకు గదులలో అతిథులకు ఎలా సేవలందించాలో స్వయంగా శిక్షణ ఇచ్చేవారు. ప్రభుత్వ అధికారుల సతీమణులకు

కూడ జమాఅత్ పరిచయం చేయించేవారు. పేదల పట్ల చాలా శ్రద్ధ చూపించేవారు.

గౌ॥ మిర్జా వసీమ్ అహ్మద్ గారి మరణం తర్వాత పది సంవత్సరములు ఖాదియాన్‌లోనే నివాసముండిరి. ఆరోగ్యము క్షీణించడంతో వారి కుమార్తెలు చికిత్స కొరకు ఆమెను రబ్వా తీసుకొని వచ్చిరి. వర్తమాన ఖలీఫా అనుమతి లేనిదే నేను ఖాదియాన్‌ను విడిచి ఎక్కువ కాలముండనని అనేవారు. నాకు వారు వ్రాయగా మీరు ఎంత కాలమైనా ఉండవచ్చునని వారికి నేను సమాధానమిచ్చితిని.

చాలా మంది ముస్లిమేతరులు కూడ వారి అంత్యక్రియ కార్యక్రమములో పాల్గొన్నారు. ఖాదియాన్ ప్రజలు వారిని, వారు ఖాదియాన్ ప్రజలను ఎంతో ఆదరించేవారు. ఖాదియాన్ నుండి చాలా మంది స్త్రీల ఉత్తరములు వచ్చాయి. వారెంతో అనురాగముతో వారి గురించి ప్రస్తావించారు. ఖాదియాన్‌లో సుదీర్ఘ కాలము నుండి నివాసముండే పురుషుల పిల్లలు కూడ ఆమె మమ్ములను ఒక తల్లిగా పోషించారని వ్రాశారు. ఖిలాఫత్ పట్ల వారు చాలా విధేయత కలిగి ఉండిరి. ఏ విధంగా ఆమె హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని (రజి) పట్ల వినమ్రత, సంపూర్ణ విశ్వసనీయత చూపించారో దానిని కొనసాగించారు. నాతో కూడ వారు అలాగే వ్యవహరించారు. ఇది ఆదర్శనీయం. ఇక్కడ నాతో భేటి అయినప్పుడు చాలా గౌరవ మర్యాదలతో కలిశారు. 2005వ సం॥లో నేను ఖాదియాన్ వెళ్లినప్పుడు ఎంతో వ్యాకులతతో అతిథి మర్యాదలు చేయుటకు ప్రయత్నించారు. ఇలాగే ప్రతి భేటీ సందర్భమున వారి ముఖములో ఆనందము కనిపించేది. 2005వ సం॥లో ఆరోగ్యము మంచిగా లేకున్నను నేను ఖాదియాన్ నుండి తిరిగి వస్తున్నప్పుడు వీడ్కోలు పలుటకు ఢిల్లీ వరకు వచ్చి ఉండిరి. అల్లాహ్ తఆలా వారి స్థాయి అంతస్థులను పెంచుగాక! వారి పిల్లలను కూడ వారి పుణ్యములను కొనసాగించుటకు అనుగ్రహించుగాక!

ఖాదియాన్ ప్రజలను వారే విధంగా ఆప్యాయతతో కలిపి ఉంచారో వారు కూడ పరస్పరం అదే ఆప్యాయతతో ఉండేందుకు అల్లాహ్ తఆలా వారిని అనుగ్రహించుగాక! ఇప్పుడు ఖాదియాన్‌లో హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం వంశమునకు చెందిన వారు అనగా రక్త సంబంధీకులు ఎవరు లేరు. అక్కడికి ఎవరో వచ్చేందుకే అల్లాహ్ తఆలా అవకాశములను కల్పించుగాక! అల్లాహ్ తఆలా మృతురాలి స్థాయి అంతస్థులను పెంచుగాక!

ఇలాగే హుజూరె అన్వర్ గౌ॥ ముహమ్మద్ అర్షద్ అహ్మదీ యు.కె. గారి ప్రత్యక్ష అంత్యక్రియ ప్రార్థన, గౌ॥ అహ్మద్ జమాల్ అఫ్రో అమెరికన్ గారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివిస్తానని ప్రకటించి మృతుల సద్గుణములను ప్రస్తావించి, వారి స్థాయి అంతస్థులను పెంచాలని ప్రార్థన చేసిరి.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ۔ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا۔ مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ۔ وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ۔ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَأْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ۔ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ۔ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Telugu Desk)*